

# రియల్ క్రిస్టియన్ ఫ్యామిలి

ఆధ్యాత్మిక న్యూస్ పేపర్

RNI - APTEL/2013/48347

EDITOR: S. NAGESWARAO (Jeevan)

Email : rcf2011mnm@gmail.com

# REAL CHRISTIAN FAMILY

Beside Latha Hospital, C/o Heaven Way Bible House, Old Gajuwaka ,Visakhapatnam-26, A.P. Cell:9396235152



## స్వాగత సుమాంజలి




గాజువాక పట్టణములో దేవుని వాక్యమును వెదజల్లి అనేక సంఘాలకు, కుటుంబాలకు ఆశీర్వాదకరముగా నిలుచుటకు దేవుని పేరట విచ్చేస్తున్న **సహో॥ హ్యారీ గోమ్స్ గారికి** స్వాగత సుమాంజలి

J.C.HOME CHILDREN & EDITOR



Published from VISAKHAPATNAM | సంపుటి : 3 | సంచిక : 01 | ఎడిటర్ : ఎస్. నాగేశ్వరరావు(జీవన్) | 2015 జనవరి | పేజీలు : 8 | ₹ : 10/-


# సమస్యగా మారిన క్రైస్తవ్యం

**ఇండియా న్యూస్ లింక్ :-** మీ క్రైస్తవ్యం మాకు "సమస్య", దానికి మా ఈ ప్రయత్నమే "ఘర్‌వాప్‌సి".

ఇప్పటి నుండి
క్రైస్తవ్యం లేదు, హిందూత్వం మాత్రమే!
బైబిల్ లేదు, భగవత్ గీత మాత్రమే!
అయితే మీరు మారాలి లేదా మీరు మా హిందుదేశాన్ని విడిచిపోవాలి...

**WE WILL ERASE CHRISTIANITY BY 2021**

ఈ విషయం "వాట్స్ యాప్" ద్వారా మొబైల్స్‌కి ఛాటింగ్ రూపములో చేర వేయబడతున్న సమాచారము. ఇది చదివిన క్రైస్తవుడా, మరి నీవు ఏమి చేద్దామనుకుంటున్నావు? హిందూ దేశాన్ని విడిచిపోతావా లేదా ఇంకేమైనా చేస్తావా?

## ఈ నెల పుట్టినరోజు, పెండ్లిరోజు జరుపుకుంటున్న వారికి ఈ నెల వాగ్దానం

**ధైర్యము వహించుడి, మేలు చేయుటకై యెహోవా మీతో కూడ ఉండును.**
- 2 దిన॥ 19 : 11.

## లోపలి పేజీల్లో...


అతడు చేయునదంతయు సఫలమగును - 2లో
2015 నూతన స్త్రీ 4 లో...
ఆ ముగ్గురితో ఆయనెవరు? - 5లో
పరిశుద్ధ గ్రంథములో ప్రత్యేక లక్షణములు కలిగిన మనుష్యులు ! - 6లో


## వచ్చే సంచికలో...

పిల్లలకు, పెద్దలకు **స్పెషల్ ఆర్టికల్**

# పాఠకులకు ప్రకటన

ప్రభువు నందు ప్రియమైన **రియల్ క్రిష్టియన్ ఫ్యామిలి** పాఠకులకు వ్రాయునది ఏమనగా...

అయ్యా! "రియల్ క్రిష్టియన్ ఫ్యామిలి" అనే మంత్లీ న్యూస్ పేపర్‌ను మీకు చాలాకాలము నుంచి పంపిస్తున్నాము. మీరు పొందుకుంటున్న ఈ పత్రికపై మీ అభిప్రాయమును (బాగుంది/ బాగోలేదు / ఆశీర్వాదకరముగా ఉంది, లేదు అనే స్వంత అభిప్రాయమును) మాకు తెలియజేయండి. మేము కూడా సంతోషిస్తాము.

అయితే ఒక నెల పత్రిక ముద్రించుట వెనుక ఎంతో వ్యయ ప్రయాసలు దాగియున్నవి. రాత్రనక, పగలనక కష్టించి, ప్రార్థించి, ఆర్టికల్స్ సిద్ధపరచి, న్యూస్‌ను సమకూర్చి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని పత్రిక సిద్ధపరచడం ఒక వంతు అయితే దానిని ప్రింట్ చేయుటకు వేలాది రూపాయల ఖర్చు చేస్తున్నాము.

ఎందుకు ఇదంతా వ్రాసామంటే దయతో మీరు మా ప్రయాసను గుర్తించి ప్రోత్సహిస్తారని, అది కూడా జాలితో కాదు మీరు పత్రికను పొందుకుంటున్నారు కాని దానికి మూల్యం చెల్లించడం లేదు. కాబట్టి ఇకనుంచైనా దయచేసి రెన్యూవల్ చేసుకొని పత్రికాభివృద్ధికై మీ ప్రోత్సాహాన్ని అందించగలరనేదే మా విన్నపము.

**గమనిక :** ఈ లేఖ అందిన వెంటనే

- **మీకు ఈ పత్రిక అవసరము లేదనుకుంటే ఆ విషయాన్ని మాకు తెలపండి చాలు ఆపేస్తాం.**
- మీకు ఒకటికి మించి పత్రికలు వస్తున్నా, అడ్రస్సు మారినా / మార్పులున్నా దయతో మాకు తెలుపండి.
- మీకు ఈ పత్రిక కావలసినచో మీరు **సంవత్సరానికి గాను కేవలము రూ. 200/-** లు డొనేషన్‌గా పంపించండి చాలు.

మీకు ఈ పత్రిక సంవత్సరమంతా పోస్టల్ ద్వారా పంపిస్తాము.
దయతో ప్రార్థించండి. మాతో సహకరించండి.

**గమనిక :** మీలో కొందరు ప్రకటనదారులు మీ ప్రకటనలు ప్రకటింపజేసుకున్నారు, గాని దానికి చెల్లించాల్సిన మూల్యం చెల్లించలేదు. దయతో చెల్లించి జె.సి.హోమ్ లో గల పిల్లల పోషణకు, విద్యకు సహకరించగలరని విన్నవిస్తున్నాము.


OUR ADDRESS : **REAL CHRISTIAN FAMILY**

HEAD OFFICE : # 8-11-23, Beside Latha Hospital, Old Gajuwaka.
BRANCH OFFICE: PO.Box No:1130, Malkapuram, Visakhapatnam -11.


**గమనిక :** మీరిచ్చే రూ॥ 200/- పేపర్ ఖర్చు పోగా మిగిలింది జె.సి.హోమ్ లో అనాధ పిల్లల విద్య మరియు పోషణకు ఖర్చు చేయబడుతుందని గమనించగలరు.

ఆన్‌లైన్ ద్వారా మీ డొనేషన్‌ను ఈ అకౌంట్ నెంబర్‌కు పంపించవచ్చు (లేదా) దగ్గరివారైతే స్వయాన అందించవచ్చు.
ఇంకా మీకు వీలు కాకుంటే మాకు ఫోన్ చేస్తే మేమే మీ దగ్గరకు వచ్చి కలక్ట్ చేసుకుంటాము.

Account Name : S. NAGESWARA RAO,
Account Number : **30612852471**,
Branch : S.B.I., B.H.P.V. Branch, Visakhapatnam.


రండి! వినండి !! ఆశీర్వాదం పొందండి !!!

"అయితే ఇది మొదలుకొని నేను మిమ్మును ఆశీర్వదించెదను" – హగ్గయి 2:19

హోలి స్పిరిట్ పవర్ మినిస్ట్రీస్ సమర్పించు...


# ఆశీర్వాద, సువార్త, స్వస్థత సభలు

## పాత గాజువాక

ఫిబ్రవరి 2015
**10, 11, 12, 13**
మంగళ, బుధ, గురు, శుక్రవారములు

లంకా వారి గ్రౌండ్స్

ప్రతిరోజు సాయంత్రం 6:00 గం॥లకు



సహో॥ హ్యారిగోమ్స్ గారు
(తొమ్మిది ఆత్మవరములతో నింపబడి జనులను దీవించుటకై పంపబడిన దైవజనులు)
కోయంబత్తూర్

ఆత్మకు మోక్షము

శరీరమునకు స్వస్థత



కన్వీనర్ :
పాస్టర్ యల్.ఆర్. బిల్లీగ్రాహమ్
సెల్ : 96522 75372

కృపవలన ఐశ్వర్యము ఘనత పొందు నిమిత్తము అందరూ ఆహ్వానితులే...



3వ పేజిలో హ్యారీ గోమ్స్ గారి ద్వారా యేసుక్రీస్తు ప్రభువు జరిగించనైయున్న అద్భుత కార్యాలను చూడగలరు.


**సమయాన్ని సద్వినియోగం చేసుకొని - సువార్త ప్రకటించి - నశించిపోతున్న ఆత్మలను సంపాదించు**




**జీవన్న:** హాయ్ పిల్లలు! ఎలా ఉన్నారు?
**పిల్లలు :** ఓ బాగానే ఉన్నాము.
**జీవన్న :** క్రిస్మస్, న్యూఇయర్ సెలబ్రేషన్స్ ఎలా జరుపుకున్నారు ?
**పిల్లలు :** ఓ చాలా ఆనందంగా జరుపుకున్నాము.
**జీవన్న :** చాలా సంతోషము పిల్లలు. ఇంతకి న్యూఇయర్‌కి మీరు కొత్త నిర్ణయాలు తీసుకున్నారు కదా? అవి నేను ఇలా ఉండాలి, అలా ఉండాలి అని. చాలా మంచిది. మీరు తీసుకున్న నిర్ణయము ప్రకారముగా, మీరు ఏమి చేసినా అది ఫలించాలంటే (మంచిగా జరగాలంటే) ఏమిచేయాలో తెలుసా? అదే ఈ సంచిక స్పెషల్ చదువుదామా మరి?

**అతడు (అనగా నీవు) చేయునదంతయు సఫలముగును.**

**జీవన్న :** ఏమి చేస్తే సఫలమవుతావో తెలుసా? తెలుసుకో - తెలుసుకొని అలా జీవించు -

**1వ కీర్తన లో ఏముందంటే**

"దుష్టుల ఆలోచన చొప్పున నడువకుండా" అనగా చెడ్డవారితో స్నేహము చేయకూడదు. "పాపుల మార్గమున నిలువకుండా" అనగా ఆజ్ఞ అతిక్రమమే పాపము కదా! అందుకే పాపులు నిలబడే చోట నిలబడకూడదు. "అపహాసకులు కూర్చుండు చోట కూర్చుండకుండా" అపహాసకులు అంటే వాడి గురించి, వీడి గురించి చాడీలు చెప్పుకోవడం, లేనిపోని మాటలతో సమయాన్ని వృధాగా గడిపే వారు. అలాంటి వారితో కలిసి కూర్చోకూడదు.
**పిల్లలు :** మరి ఏమి చేయాలి?
**జీవన్న :** వెరీ గుడ్! మంచి ప్రశ్నే వేశారు
**జీవన్న :** "యెహోవా ధర్మశాస్త్రమందు" అంటే మనకు దేవుడిచ్చిన బైబిల్ నందు "ఆనందించుచూ, దివారాత్రము దానిని ధ్యానించువాడు" అంటే బైబిల్‌ను చదువువారు "ధన్యులు". అంటే నీవు అనుదినము బైబిల్‌ను చదివితే నీవు కూడా ధన్యుడవు - ధన్యురాలవగుదువు.

ఎప్పుడైతే నీవు ధన్యుడుగా - ధన్యురాలుగా మారతావో అప్పుడు నీవు "నీటి కాలువల యోరను నాటబడినదై ఆకు వాడక తన కాలమందు ఫలిమిచ్చు చెట్టువలె నుందువు(దురు)" "అతడు(అనగా నీవు) చేయునదంతయు సఫలమగును.".

అర్థమైందా పిల్లలు! దేవుడు ఈ 2015లో మీరు చదువుచున్న చదువులోను, సండేస్కూల్లో, ఆటల్లో, పాటల్లో ఇంకా ఇతర యాక్టివిటీస్ అన్నిటిలో కూడా మిమ్మును యేసయ్య ఫలింపజేయునట్లు మీరు పై విధంగా నడుచుకొనండి. తప్పకుండా మీరు చేసే ప్రతి పని ఫలిస్తుంది. ఆమెన్!!.

**మీరు బహుగా ఫలించుటవలన నా(మన) తండ్రి(యేసయ్య) మహిమపరచబడును;**
**యోహాను 15:8**

పిల్లలు! 2015 లో మీరు ఫలించువారుగా ఉండాలని మేము ప్రార్థిస్తున్నాము. మీరు(మీ కుటుంబమంతా) మా కొరకు ప్రార్థించండి? ప్లీజ్.

మీ జీవన్న

పిల్లలకు, పెద్దలకు వచ్చే సంచిక నుండి చదవండి, నేర్చుకొండి, అందరితో ఆ ఆనందాన్ని పంచుకొండి.
స్పెషల్ ఆర్టికల్ Special ARTICLE - by JEEVAN ANNA
A B C D E F G H I J K L M N O P Q R S T U V W X Y Z
'A' అనే అక్షరము నుంచి 'Z' అనే అక్షరము వరకు నెలకి ఒక అక్షరముతో కూడిన పేర్లు బైబిల్‌లో నున్నవన్ని ఇందు చూడవచ్చు. అలాగే ఏదో ఒక్కరి గుణగణాలను చదివి నేర్చుకోవచ్చు.
ఉదా :- ADAM, ABRAHAM, ANNA, ASHA, AVVA, AKSHA,

అతి త్వరలో...
బాలుడు నడువవలసిన త్రోవను వానికి నేర్పించుము, వాడు పెద్దవాడైనప్పుడు దానినుండి తొలగిపోడు.
చిన్నపిల్లలను దేవుని యొద్దకు ఎలా నడిపించాలి ? R.C.F. ద్వారా
1 SUNDAY SCHOOL TEACHERS TRAINING
సండేస్కూల్ టీచర్స్ ట్రైనింగ్ పొందుకునే అవకాశం
✤ 6 నెలల తరువాత 2 రోజులు సెమినార్ నిర్వహించి సర్టిఫికెట్ తో మెటీరియల్ మరియు అభిషేక ప్రార్థన తో సిద్ధపరచబడతారు.
2 SPOKEN ENGLISH for all
స్పోకెన్ ఇంగ్లీష్ (ప్రత్యేకంగా పాస్టర్లకు) (Special for Pastors)
3 యేసు క్రీస్తు రెండవ రాకడ (సీరియల్ పద్ధతిలో)

న్యూఇయర్ గిఫ్ట్‌గా యూదుల క్యాలెండర్
నెలల పేర్లు ఏ నెలది ఆ నెలలో నేర్చుకొండి
జనవరి JANUARY = టెబెత్ (Tebeth)




J.C.HOME అనే అనాథ ఆశ్రమములో పోషించబడుచున్న దేవుని పిల్లలకు మీరు సంవత్సరములో ఒక్క రోజు స్పాన్సర్ (365-1) చేయవచ్చు. అది కూడా మీ పుట్టినరోజు, పెళ్ళిరోజు లేదా ఏ శుభ సందర్భానైన స్పాన్సర్ చేసి పిల్లల్ని ఆనందింపజేయవచ్చు. ఇప్పటికే మీలో కొంతమంది ఇలా చేస్తున్నారు - మీకిష్టమైతే ముందుగా డేట్ బుక్ చేసుకోగలరు. మీకు తెలిసిన వారికి తప్పక చెప్పండి.

తండ్రియైన దేవుని యెదుట పవిత్రమును,నిష్కళంకమైన భక్తియేదనగా దిక్కులేని పిల్లలను ,విధవరాండ్రను వారి ఇబ్బందులలో పరామర్శించుటయే... యాకోబు 1:27
JESUS COMFORT HOME
JC HOME Regd. No. 2009/84
జె.సి హోమ్ వారి ఆహ్వానం
మా ప్రియమైన జె.సి హోమ్ స్పాన్సర్స్‌కు, అభిమానులకు ప్రభువు పేరట వందనములతో తెలియజేయునది.


(అనాధ ఆశ్రమములోని పిల్లలు)

నిత్య అవసరములు : గ్రుడ్లు, రైస్, ఆయిల్, పప్పులు, కూరగాయలు, చికెన్, స్నాక్స్ మొ॥
అవసరతలు : ఐరన్ బాక్స్, చాపలు, చార్జింగ్ లైట్స్, గ్రైండర్, పాత్రలు మరియు ముఖ్యముగా ఈ సంవత్సర స్కూల్ ఫీజులు చెల్లించాల్సి ఉంది.
గమనిక : మీరందించే సహాయం ధన రూపేణా కాక వస్తు రూపాన ఇస్తే మంచిది. మీకిష్టమైన ఏ వస్తువులైనా సరే మీరే స్వయంగా మీ చేతుల మీదుగానే అందించవచ్చు. దయతో ప్రార్థించండి! వీలైతే సహకరించండి!!
S. Nageswara Rao, A/c. No: 3061 2852 471,
S.B.I, B.H.P.V Branch, Visakhapatnam.
అడ్రస్ : మల్కాపురం పోలీస్ స్టేషన్ వెనుక,ఎ.కె.సి కాలని,మల్కాపురం.
Malkapuram Police Station Backside, A.K.C.Colony, Malkapuram.
9396235152
7842492775

హోమ్ స్పాన్సర్స్ అయిన మీ కొరకు మేము ప్రతిరోజు, ఉదయం, సాయంత్రం ప్రార్థన చేయుచున్నాము. దయతో మీరు కూడా మా కొరకు ప్రార్థించండి.



## ఎడిటో 'రియల్'

# మీరు ఏమైయున్నారు ?

**ప్రభువునందు ప్రియులైన పాఠకులకు క్రీస్తు కృపను బట్టి**

**నూతన ఉద్దేశముతో**

వ్రాయునది ఏమనగా

దేవుని ఉచిత కృపను బట్టి 2014వ సంవత్సరాన్ని జయించి 2015లోనికి నడిపించ బడియున్నాము. అందును బట్టి దేవునికి స్తోత్రము.

దేవదేవుడు మనలను ప్రేమించి మరొక నూతన సంవత్సరము అనే దయా కిరీటాన్ని మనకను గ్రహించాడు. అయితే ఆయన ఉచిత కృప వలన పొందుకొన్న ఆ కిరీటాన్ని ఎలా కాపాడుకోవాలో ఎరిగియున్నారా?

గత 2014 అనే కిరీటాన్ని చాలా మందికి కాపాడుకొనే విధానం తెలియక దానిని నాశనం (పాడు) చేసుకున్నారు. కొందరైతే వారి జీవితాలను ఈ భూమి మీద లేకుండా చేసేసుకున్నారు.

కిరీటాన్ని రాజులు లేదా అర్హత కల్గిన వారు మాత్రమే ధరిస్తారు. ఆ కిరీటాన్ని మన సొత్తుగా నుంచుట కొరకే ఆయన రాజులకు రాజు గాను, ప్రభువులకు ప్రభువునైయుండి మనలను ఆయన కుమార్తెలుగా, కుమారులుగా రాజులైన యాజక సమూహముగా మార్చియున్నాడు.

ఇంతకి ఆ కిరీటాన్ని నీవు పొందుకున్నావా?

మీరు పొందుకున్నారో లేదో ఒకసారి పరిశీలన చేసుకోండి? ఈ క్రింది విధముగా ఉన్నారా?

**మత్తయి 5:13-14**

మీరు లోకమునకు **ఉప్పయి ఉన్నారు**. ఉప్పు నిస్సారమైతే అది దేనివలన సారము పొందును? అది బయట పారవేయబడి మనుష్యులచేత త్రొక్కబడుటకే గాని మరి దేనికిని పనికిరాదు.

**మత్తయి 5:14-16**

మీరు లోకమునకు **వెలుగైయున్నారు**. కొండమీద నుండు పట్టణము మరుగైయుండనేరదు. మనుష్యులు దీపము వెలిగించి కుంచము క్రింద పెట్టరు కాని అది ఇంటనుండు వారికందరికి వెలుగిచ్చుటకై దీప స్థంభముమీదనే పెట్టుదురు. మీ సత్క్రియలను చూసి పరలోకమందున్న మీ తండ్రిని మహిమపరచునట్లు వారి యెదుట మీ వెలుగు ప్రకాశింపనియ్యుడి.

ప్రియులారా! పై వాక్యభాగం అర్ధమైందా?.

మీరు లోకమునకు ఉప్పుగాను, వెలుగుగాను జీవించవలెనని అలా జీవించినచో మీరు సత్క్రియలను అనగా మంచి క్రియలతో కూడిన మంచి జీవితము (దేవుని చిత్తానుసారమైన జీవితమును) కలిగియున్నచో, మీరు దేవునికి మహిమకరముగాను, అనేకులకు మాదిరికరమునైన జీవితమును జీవించి ఆయన అనుగ్రహించు కిరీటమును పొందుకునే వ్యక్తిగా లోకమునకు ఉప్పుగాను, వెలుగుగాను జీవించు. వాని వాని క్రియ చొప్పున ప్రతివానికిచ్చుటకు నేను సిద్ధపరచిన జీతము నాయొద్ద యున్నది.

నీ దేవుడు ఈ నూతన సంవత్సరమును నీకు దయాకిరీటముగా నిచ్చింది ఎందుకో ఇప్పటికైనా గుర్తించి నేటినుంచైనా ఆలాగున జీవించుటకు ప్రయత్నించు. దేవుడు నీకు అట్టి మహాకృపను దయచేయును గాక!. ఆమేన్.

**"మరణము వరకు నమ్మకముగా ఉండుము నీకు జీవకిరీటమిచ్చెదను" - ప్రకటన 2:11.**

**"ప్రభువు తన్ను ప్రేమించు వారికి వాగ్దానము చేసిన జీవకిరీటము పొందును." - యాకోబు 1:12**

జీవన్

## సముద్ర అలలకు కూలిపోయిన గలలియ చర్చ్

**విశాఖపట్నం న్యూస్ లింక్ :-** విశాఖపట్నంలో గల యారాడ అనే ప్రాంతములో సముద్రము ఉంది. ప్రముఖ బీచ్‌లతో పాటు దీనికి కూడా యారాడా బీచ్ అనే పేరు పొందింది. ఆ బీచ్‌ను కూడా ప్రతిదినం పలువురు పర్యాటకులు సందర్శిస్తూ ఉంటారు. అయితే ఆ సముద్రపు ఒడ్డున పరిశుద్ధ గ్రంధములో గలిలయ సముద్రము ఒడ్డున, అనేక ఆశ్చర్యకార్యాలు జరిగించి నట్లు, యేసుప్రభువు వారు ఆ ప్రాంతాలలో పరిచర్య చేసిన రీతి మాదిరి గానే యారాడా సముద్రము ఒడ్డున కూడా గలిలయ ప్రార్థనా మందిరాన్ని నిర్మించారు. చాలాకాలముగా ఆ మందిరములో ప్రార్ధనలు జరుగుచున్నవి. కాని ఈ మధ్య సముద్ర ఉద్రిక్తత అధికమై సముద్రపు అలలు ముందుకు రావడముతో చర్చి నేలమట్టము వరకు కుప్పకూలిపోయింది. దానితో సేవకుడు, విశ్వాసులు ఎంతో క్షోభకు గురయ్యారు. ప్రియ క్రైస్తవ్యమా! ఆ చర్చి తిరిగి కట్టబడుటకు, కావల్సిన సహాయము కొరకు ప్రార్థించండి. అవకాశముంటే సహాయము కూడా నేరుగా అందించండి.

ఈ నాలుగు రాత్రులు కూడికలలో పాల్గొని ఈ క్రింద చెప్పబడిన ఆశీర్వాదములు పొందు నిమిత్తము మీరు పాల్గొనవలెనని ఆహ్వానిస్తున్నాము.

| ఆశీర్వాదం | ఈ క్రింది స్వస్థతల కొరకు ప్రార్థన చేయబడును | సువార్త వలన కలుగు ఆశీర్వాదములు |
| --- | --- | --- |
| 1. కుటుంబ ఆశీర్వాదము ఐకమత్యముగా ఉండు నిమిత్తము. | 1. పరమవైద్యుడైన దేవుని హస్తము పై తల నుండి క్రింది కాలు వరకు ఉన్న ప్రతి వ్యాధి నుండి స్వస్థత పొందు నిమిత్తము. | 1. మీ ఆత్మను అనుగ్రహించిన దేవుని యొద్దకై మీ ఆత్మ చేర్చబడి నిత్యజీవము కలుగు నిమిత్తము. |
| 2. మీ పిల్లల, మీ తరములు స్వాస్థ్యము ఆశీర్వదించబడునట్లు. | 2. చెడిపోయిన అంతఃరేంద్రియములు నూతనపరచబడి ఆరోగ్యముగా జీవించునట్లు. | 2. పేదవారు, దీనదరిద్రులను ఈ సువార్త కృపవలన ఐశ్వర్యవంతులుగా మార్చబడు నిమిత్తము. |
| 3. గొడ్రాలు గర్భము తెరువబడి సంతాన ప్రాప్తి కలుగు నిమిత్తము. | 3. చిన్న తలనొప్పి నుండి అతిభయంకరమైన వ్యాధి వరకు ఈ సృష్టికర్త మిమ్ములను స్వస్థపరచు నిమిత్తము. | 3. నలిగిన మనస్సు, విరిగిన హృదయంతో ఉన్న ప్రతి జీవితమును దేవుడు కనికరింపబడునట్లు. |
| 4. మీ ఉద్యోగము, మీ వ్యాపారము, మీ వ్యవసాయం బహుగా దీవించబడు నిమిత్తము. | 4. దయ్యపు శక్తులు, బలహీనపరచు ఆత్మల నుండి విమోచించబడి స్వస్థత కలుగు నిమిత్తము ప్రార్థించబడును. | 4. నిరాశ నిస్పృహతో కొట్టుమిట్టాడుతున్న మీ ప్రాణమునకు దేవుని సన్నిధిలో విశ్రాంతి కలుగునట్లు ప్రార్థించబడును. |
| 5. జ్ఞానము, బుద్ధి, వివేకము పొందుకొని మీ పిల్లలు తరములు ఆశీర్వదించబడునట్లు. | | |

ఈ కూడికలు కేవలము దేవుని మహిమార్థమును, మీ పట్టణము చుట్టుప్రక్కల గ్రామముల క్షేమాభివృద్ధి చెందు నిమిత్తము మాత్రమే నిర్వహించబడుచున్నవి.

దేవుని శక్తి చూడవలెనని ఆశీర్వాదముతో జీవించవలెనని ఆశపడుతున్న ప్రతి ఒక్కరూ ఆహ్వానితులే... కులము, మతము, జాతి పక్షపాతము లేని దేవుని సన్నిధికి తరలిరండి ! ఆశీర్వాదములు పొందండి.

మీ ప్రార్ధనా అవసరతలకై సంప్రదించండి... హోలి స్పిరిట్ పవర్ మినిస్ట్రీస్, సీయోను ప్రార్థనా మందిరము
డో.నెం. 6-57-21, శ్రామికనగర్, పాత గాజువాక, విశాఖపట్నం - 530 026, సెల్ : 96522 75372, 98489 64192

ఇప్పటివరకు 341 మహాసభలు జరిగినవి. అనేకమంది రక్షణ ఆశీర్వాదం పొందుకున్నారు. మరియు అనేకమంది అనేక రకాల వ్యాధుల నుండి స్వస్థతలు పొందుకున్నారు.

వివరములకు : క్యాంపైన్ మేనేజర్ : బ్రదర్ మోజెస్, ఫోన్ : 9866773356, 08122023245 (T.N.)

హెవెన్ వే బైబిల్ హౌస్
Heaven Way BIBLE HOUSE

అన్ని రకాల
✦ బైబిల్స్ ✦ సాహిత్యం ✦ గిఫ్ట్ ఆర్టికల్స్
✦ మ్యూజికల్స్ ఐటమ్స్
✦ ప్రభు రాత్రి సామగ్రి
✦ సి.డిస్, డి.వి.డిస్ మరియు
క్రైస్తవులకు అవసరమైన అన్ని రకాల వస్తువులు లభించును

లతా హస్పటల్ ప్రక్కన, హెవెన్ రోడ్, పాతగాజువాక , విశాఖ-26
Cell : 9542786220, 8978943534

### ప్రార్థించండి

దయతో ప్రార్థించండి! ఈ పత్రిక అభివృద్ధి కొరకు, అనేకులకు ఆశీర్వాదకరముగా నుండునట్లు ఆర్థిక సహాయము కొరకు, ఎడిటర్‌కు జ్ఞానాభివృద్ధి కొరకు మీ అనుదిన ప్రార్థనలో దయతో జ్ఞాపకం చేసుకొనండి.

PRAYER OIL
72 గం॥లు సంఘమంతా ఉపవాసముతో ప్రార్థించిన రివైవల్ యెరూషలేము ప్రేయర్ ఆయిల్ కొరకు సంప్రదించండి. రోగములు, బాధలు, దయ్యాలను పారిపోగొట్టగల శక్తివంతమైన ప్రేయర్ ఆయిల్.
9542786220

# 2015 నూతన స్త్రీ

ప్రభువు నందు అత్యంత ప్రియమైన ఆర్.సి.ఎఫ్ కుటుంబ పాలిభాగస్తులందరికి వ్రాయునది ఏమంటే..

కుటుంబం అనే మాట ప్రభువునకు ఎంతో ఇష్టం. అందులో స్త్రీ పాత్ర అంటే ఇంకా ఇష్టం. ఎందుకంటే స్త్రీ విధేయురాలు గనుక. కాకపోతే కొందరు అవిధేయురాండ్రు కూడా ఉండవచ్చు.

**న్యూఇయర్ లో నూతన స్త్రీ పాత్ర:** కుటుంబములో యాజమాని పాత్ర ఎంత ప్రాముఖ్యమో దానికి ధీటుగా స్త్రీ పాత్ర కూడా ఉంటేనే ఆ కుటుంబము అన్ని విషయాలలో ఆశీర్వాదకరముగా వుంటుంది.

**అవిధేయత గల స్త్రీ :** బైబిల్‌నందు ఒక రాజు గారు 120 సంస్థానాలకు మంచి రాజుగా ఉన్నాడు. అతడు గొప్ప విందు చేయించి, ఆ విందులో తన భార్యను నాట్యమాడమని ఆజ్ఞాపించాడు. దానికి ఆమె తిరస్కరించింది. దానితో రాజుకు మరియు అధికారులందరికి కోపము వచ్చింది. రాజు ప్రధానులను పిలిచి ఈ స్త్రీ సంగతి ఏమని అడుగగా వారు ఇలా తీర్పునిచ్చారు. ఈ విషయాన్ని ఇలాగే వదిలేస్తే రాణులందరు ఇకపై రాజులను ఎదిరించెదరు. స్త్రీలంత పురుషులను ఎదిరింతురు. పురుషుడంటే గౌరవము లేని దుస్థితి పుట్టుకొస్తుంది. అందుకే ఈ స్త్రీ స్థానములో మరొక స్త్రీని రాణిగా ఏర్పరచాలని తీర్మానించారు. ఆ తీర్మానం ప్రకారమే ఆ చుట్టుప్రక్కల అందమైన రాజకుమార్తెలను, యౌవ్వనరాండ్రల నందరిని రప్పించి ఒక సంవత్సరకాలము వారిని అలంకరించుకొనుటకు అవకాశమునిచ్చి వారిపై హేగే అనే నపుంసకుడిని అధికారిగా నియమించారు.

సంవత్సరము పూర్తయ్యాక ఎవరి వంతు చొప్పున వారు రాజు గారి ఎదుటికి వెళ్ళారు కాని ఎవరునూ ఆయనకు నచ్చలేదు. హదస్సా వంతు రాగానే (ఆమె ఒక అనాధయైన ఎస్తేరు), ఐతే రాజు గారికి ఆమె ఇష్టమైంది. దీనితో ఆ అనాథ రాజు గారి భార్యగా 120 సంస్థానాలకు రాణిగా ఎన్నిక చేయబడింది.

ఓ స్త్రీ ఆనాడు ఆమె 120 సంస్థానాలకు రాణిగా అవకాశం పొందితే, నేడు నీవు కూడా 2015 అనే సంవత్సరముపై అధిపతిగా రాణిగా లేక 2015ని ఏలే అవకాశాన్ని దేవుడు నీకిచ్చాడు. ఈ 2015 వ సం॥ అనే 365 రోజులను నీవు ఎంత చక్కగా అలవరచుకోవాలో తెలుసుకో? ఎలా అంటే, అనాధియైన ఎస్తేరు అప్పటి వరకు ఒక చిన్న గుడిసెలో ఉండి ఉండేది. ఇప్పుడు ఒక్కసారే రాజు గారి ఆ ఉన్నతమైన రాజకోటలోకి ప్రవేశించింది. గుడిసె నుంచి రాజకోటలోనికి వచ్చిన ఆమెకు అది అంతా క్రొత్తగానే ఉంది. అది 2015 సంవత్సరము కంటే ఎన్నో రెట్లు ఎక్కువ. అయితే ఆమెకు దేవుడిచ్చిన రాణి స్థానాన్ని బహు చక్కగా వినియోగించుకొని, రాజుకి తగిన రాణిగా, భార్యగా, పరిస్థితులన్ని క్రొత్తయినప్పటికి కూడా దేవునియందు భయభక్తులు కల్గి జ్ఞానమును పొందుకొని సమస్తాన్ని చక్కగా అలవరచుకొని, ప్రపంచములోనే ఒక గొప్ప మాదిరి కల్గిన రాణిగా, నేటికి స్త్రీలందరికి గొప్ప మాదిరిని ఉంచిన గొప్ప వణితగా, సాక్షిగా మిగిలింది.

చదివిందంతా చాలా బాగుంది. ఇంతకి ఒక తల్లిగా, కుమార్తెగా, కోడలిగా, నీ మాదిరి ఎలా ఉంది? నీ జీవిత విధానం ఎలా ఉంది? మరి ముఖ్యముగా ఈ 2015 నూతన సంవత్సరాన్ని ఎలా ప్లానింగ్ చేసుకున్నావు? సంవత్సరాలు గతించిపోతుంటాయి. మరలా క్రొత్త సంవత్సరాలు వస్తుంటాయి. అలాగే పరిస్థితులు కూడా నూతనమవుతుంటాయి. అయితే అది నీవు అలవరచుకునే విధానాన్ని బట్టి ఉంటాయి. **ఇదిగో పాతవి గతించెను - సమస్తమును క్రొత్తవాయెను.**

న్యూఇయర్‌లో నూతన స్త్రీగా నీ ఆలోచనలు, అలవాట్లను, అలాగే నీవు చేసే ప్రతి పనిని కూడా నూతనముగా ఉండునట్లు మరి ముఖ్యముగా ప్రభువునకు ఇష్టమైనట్లు ఎస్తేరులా జీవించు. అప్పుడు నిన్ను బట్టి మొదట దేవుడు సంతోషిస్తాడు, ఆ తర్వాత నీ కుటుంబం, ఆపై నీ సంఘము మరియు నీ చుట్టు ప్రక్కల వారంతా సంతోషించి, ప్రభువుని మహిమపరుస్తారు. దేవుడు అట్టి కృపను మీకు అనుగ్రహించును గాక!. **మొదట నా నీతిని రాజ్యమును వెదకుడి, అప్పుడు అవన్నియు (మీకు) అనుగ్రహించబడును.**

– ఎడిటర్



# లిటిల్ నాలెడ్జ్

ఫర్ కిడ్స్


## మత్తయి 2 వ అధ్యా॥ 1-12 వ॥

### మత్తయి
గత సంచిక జవాబులు

| | | |
|---|---|---|
| 1. | యోసేపు | 1 :16 |
| 2. | యేసుక్రీస్తు | 1 :1 |
| 3. | యెకొన్యాను | 1 :11 |
| 4. | శల్మా(తండ్రి), రాహాబు(తల్లి) | 1 :5 |
| 5. | పదునాలుగు తరములు | 1 :17 |
| 6. | యాకోబు | 1 :16 |
| 7. | యోతామును కనెను | 1 :9 |
| 8. | పదునాలుగు తరములు | 1 :17 |
| 9. | 42 తరములు | 1 :17 |
| 10. | పదునాలుగు తరములు | 1 :17 |

1. ఏ రాజు దినములయందు యేసు పుట్టెను ?
2. యేసును పూజించుటకు ఎవరు వచ్చిరి?ఎక్కడ నుండి వచ్చిరి?
3. తూర్పు దేశపు జ్ఞానులు యేసుక్రీస్తుని ఏమని పిలుస్తున్నారు?
4. ఏ దిక్కున తూర్పు దేశపు జ్ఞానులు నక్షత్రమును చూచారు?
5. యేసు పుట్టాడు అని ఎవరెవరు కలవరపడ్డారు ?
6. ప్రవక్త ద్వారా ఏమని వ్రాయబడింది ?
7. నక్షత్రము ఎవరికి ముందుగా నడిచెను ?
8. తూర్పు దేశపు జ్ఞానులు ఎవరి దగ్గరకు వెళ్ళవద్దు అని స్వప్నమందు దేవుని చేత బోధింపబడిరి ?
9. తూర్పు దేశపు జ్ఞానులు యేసుకు ఏమి తీసుకొని వచ్చారు?
10. యేసు ఎక్కడ ఉండగా జ్ఞానులు వచ్చారు ?

## ప్రతి నెల ఒక్కో అపోస్తలుల చరిత్ర ! చదివి ఆనందించండి



# బర్తొలొమయి (నతనియేలు)

గత సంచిక తరువాయి...

బర్తొలొమయి యేసుప్రభువు 12 మంది శిష్యులలో ఒకడు.

**బర్తొలొమయి అనగా తొలమయి కుమారుడు అని అర్ధము.** ఇతడు నఫ్తాలి గోత్రికుడు. ఫిలిప్పు నతనియేలును యేసుప్రభువు దగ్గరకు వచ్చాడు (యోహాను 1:45). మొదటిగా మూడు సువార్తలలోను ఫిలిప్పు, బర్తొలొమయి పేర్లు ప్రక్క ప్రక్కన వ్రాయబడ్డాయి. **దీనినిబట్టి బర్తొలొమయి, నతనియేలు, ఇరువురును ఒకటేనని చెప్పవచ్చును.**

**హెబ్రీలో వ్రాసిన సువార్తలలో బర్తొలొమయి మత్తయి సువార్తను పట్టుకొని హిందూదేశ ప్రాంతమునకు కూడా వచ్చి వాక్య పరిచర్య చేసినట్లు చెప్పుతారు.** “అల్‌బహనస” అనే ఒయాసిస్సు ప్రాంతములో, తరువాత పాలియనం దేశములో, ఆసియా మైనరు ఫ్రిగియాలోను పరిచర్య చేసినట్లుంది.

ఫిలిప్పు సేవా కార్యక్రమముల వ్రాతలలో బర్తొలొమయి సేవా వివరములు, వారిద్దరూ కలసి చేసిన పరిచర్య వివరములు వున్నాయి. వీటి ద్వారా ఫిలిప్పు హతసాక్షి మరణము పొందు సమయములో బర్తొలొమయి కూడా మరణము పొందవలసి యున్నది. కాని ఎందువల్లనో ఆయనను ప్రభువు తప్పించాడు. ఆ తరువాతే బర్తొలొమయి ఆర్మేనియా ప్రాంతమునకు పరిచర్య నిమిత్తము వెళ్ళాడు. అక్కడ ఒక దేవాలయంను కూడా కట్టించాడు. ఇది సోవియట్ రష్యాలో వుంది. ఈ దేశంలో ప్రస్తుతము “డెరబెండ్” (పూర్వము ఆల్ ఐనా) ప్రాంతములో హతసాక్షిగా చనిపోయాడు. ఈ ప్రాంతము పూర్వపు ఆర్మేనియాకు సమీపములో వుంది. దీనిపై వివాదాలు లేవు.

### బర్తొలొమయిని గూర్చి కొన్ని సంఘటనలు

1685 లో డోర్‌మెన్ న్యూమన్ కొన్ని వివరములు వ్రాసాడు. వాటి ద్వారా, బర్తొలొమయి హిందూదేశమునకు వచ్చాడు. వస్తూ తనతో తెచ్చుకున్న హెబ్రీ భాషలోని మత్తయి సువార్త అప్పటి విశ్వాసులు కూడుకునే ప్రదేశములో దొరికింది. ప్రభువును అంగీకరించిన కొన్ని కుటుంబాలవారు ఆయన పరిచర్యకు చాలా సహకరించారు.

అక్కడనుండి ఆయన ఆఫ్రికాకు వెళ్ళాడు. ఫ్రిగియా లోని హెయిరోపోలిన్ లో ఫిలిప్పుతో కలసి పరిచర్య చేసాడు. ఆ ప్రాంతమువారు వీరిద్దరిని సిలువ మరణానికి అప్పగించాలని నిర్ణయించారు. ఫిలిప్పుతో బాటు బర్తొలొమయిని గూడా సిలువకు కట్టారు. గాని అక్కడున్న న్యాయాధిపతులు కొన్ని కారణాల వల్ల బర్తొలొమయిని విడుదలచేసి, ఫిలిప్పును మాత్రమే హతసాక్షిగా చంపారు.

జాన్‌క్రిసోస్టమ్ ప్రకారము బర్తొలొమయి అక్కడనుండి కాయోనియా, ప్రాంతానికి పరిచర్యకు వెళ్ళాడు. ఆయన పరిచర్యలో చివరి ప్రాంతము ఆర్మేనియా ది గ్రేట్ లోని “అల్బానోపిల్” ఇక్కడి ప్రజలు బహు విగ్రహారాధికులు. ఆ ప్రాంతములో నేరస్తులను సిలువవేసి చంపేవారు. **ఈ పద్ధతిని వీరు ఈజిప్టు ఆర్మేనియా నుండి అలవరచుకున్నారు. అందుచేత బర్తొలొమయిని తలక్రిందులుగా సిలువవేసి చంపారని ఆనాటి ఆ ప్రాంతపు గవర్నరు ఆదేశములనుబట్టి చెప్పవచ్చును.**

ఆధునిక ఇరాను దేశములో క్రైస్తవ నాయకులు ఒకటవ శతాబ్ధ చరిత్ర ప్రకారం బర్తొలొమయి ఆ దేశములో పరిచర్య చేసినట్లు అంగీకరించారు.

ఈయన హిందూదేశ సరిహద్దులలో పర్షియా దక్షిణ భాగములో, అరేబియా ప్రాంతములో, బహుగా సువార్త పరిచర్య చేసి ముగించుకొని ఆర్మేనియా చేరాడు. ఈ ప్రాంతములో గల **“అల్బానో “పోలిస్ లూరా ఆల్‌బన్”** లో గవర్నరు ఆదేశాల ప్రకారం తలక్రిందులుగా సిలువ వేయబడి క్రూరమైన హింసకు లోనై హతసాక్షిగా మరణించాడు. మొత్తము మీద ఆర్మేనియాలో బర్తొలొమయి 16 సం॥లు పరిచర్య చేసాడు.

బర్తొలొమయితో ఆర్మేనియాలో పరిచర్య చేసిన మరొక ప్రాముఖ్యమైన అపోస్తలుడు **యూదా తద్దయి. వీరిద్దరి సమాధులు ఆర్మేనియాకు ఉత్తర - తూర్పు దిశగా వున్నాయి.** ఆర్మేనియన్ల చరిత్ర ప్రకారము క్రీ.శ.43-66 మధ్య వీరిరువురు పరిచర్య చేసినట్లుండి తద్దయి క్రీ.శ.68లో హతసాక్షి మరణము పొందాడు. అంతేకాదు వీరు మరణించిన కాలములోనే అచ్చట క్రైస్తవులుగా మారిన సుమారు <u>1000 మంది హతసాక్షులుగా</u> మరణించారు. యెసుబియస్ ఈ విషయమును వివరించాడు.

క్రైస్తవ్యం కన్నా ముందు సుమారు మూడున్నర శతాబ్ధములకు పూర్వము అలెగ్జాండరు భారతదేశములోని సింధూనది లోయ ప్రాంతములో దండయాత్ర చేసాడు. ఇతనితోబాటు కొందరు పార్థియన్లు వచ్చారు. అలెగ్జాండరు మొత్తము 70 పట్టణములు సింధూనది పరిసరాలలో ఆక్రమించాడు. తద్వారా అనేక దేశముల నుండి వివిధ జాతులవారు, మతములవారు, నాగరికతలవారు ఈ ప్రాంతములో నిండిపోయారు. మరియు ఈ ప్రాంతమునుండి ఇతర అన్ని ప్రాంతములకు రహదారి మార్గములు కలుపబడ్డాయి.

అప్పటికే ఆ ప్రాంతానికి బర్తొలొమయి హెబ్రీ భాషలో వ్రాయబడిన మత్తయి సువార్తను పట్టుకొని యేసుప్రభువు పరిచర్య నిమిత్తము హిందూదేశానికి వచ్చాడు. ఈ విషయము ఒక సువార్తికుని ద్వారా తెలిసింది. ప్రాచీన కాలమునుండి పర్షియన్లకు బర్తొలొమయిని గూర్చి తెలుసు. “పేంటినియస్” అను ఒక స్టాయిక్ స్కూలు చదువరికి బర్తొలొమయి ఉపయోగించిన హెబ్రీ భాషలోని మత్తయి సువార్త లభ్యమయినదని, దానిని అతడు అలెగ్జాంద్రియా నుండి వచ్చు సమయములో తనతో తెచ్చుకున్నాడంటారు. చరిత్ర ఆధారాలు వున్నాయి.

బర్తొలొమయి అనగా “తొలమాయి కుమారుడు” అని అర్థము. బైబిల్‌నందు రెండవ సమూయేలు 3:3 లో గెషూరు రాజైన తొలమాయి వున్నాడు. ఈ తొలమాయికి ఒక కుమార్తె వుంది. ఈమె పేరు మయకా. ఈమె దావీదు మహారాజు భార్య. ఈమె ద్వారా దావీదునకు అబ్షాలోము జన్మించాడు. అందువలన **జెరోము ఆలోచనను బట్టి బర్తొలొమయి రాజ వంశమునకు చెందినవాడని అంటారు.**

ఆనాటి టోలమీ రాజవంశమునకైన చెందియుండవచ్చుననెడి ప్రతీతి కూడా వుంది. ఏది ఏమైనా ఇతడు ఉన్నత వంశీయుడు అయిననూ జాలరులతో కలసి యేసుప్రభువు పరిచర్యను చక్కగా చేసాడు.

బర్తొలొమయి ఆర్మేనియాలో పరిచర్య చేసే సమయములో ఆల్‌బనాలో హతసాక్షి మరణము పొందాడు. ఈ “ఆల్‌బనా” ప్రదేశము “డెర్‌బెండ్” ప్రాంతముగా పిలువబడుతుంది.

........ తరువాయి భాగం వచ్చే సంచికలో ..

**కుటుంబాన్ని కట్టేది స్త్రీయే - కుటుంబాన్ని కూల్చేది స్త్రీయే - రెండింటిలో ఏది నీ పాత్ర?**

# ‘యూ’త్ ఫైర్ YOUTH FIRE

## ఆ ముగ్గరితో ఆయనెవరు ?

యౌవ్వనస్తులందరు తప్పక చదువవలసిన ఆర్టికల్

ఆర్.సి.ఎఫ్ యౌవ్వన పాఠకులందరికి ప్రేమతో వ్రాయునది ఏమనగా!

**ప్రి**య యౌవ్వన జనమా! మీతో మరొక్క సారి కొన్ని మాటలు...

దేవుని అద్భుత మహాకృపను బట్టి 2014 వ సం॥రాన్ని ఈదుకొని 2015లోకి అడుగు పెట్టగలిగాము. అందునుబట్టి దేవునికి స్తోత్రము.

ప్రస్తుత దినాల్లో లోకములో నున్న యువత అన్ని రంగాల్లోను దూసుకుపోతున్న సంగతి మనకు తెలిసిందే. అందులో కొందరైతే పలువురుకు ఉపయోగపడే విధముగా, మరికొందరు కొందరికి మాత్రమే ఉపయోగపడే రీతిగా, ఇంకొందరైతే వారికి మాత్రమే ఉపయోగపడేటట్లు ఎవరి సామర్ధమును బట్టి వారు దూసుకెళ్ళిపోతూ సంచలనాత్మక కార్యములను సృష్టిస్తున్నారు.

ఇంతకి ప్రియ యువతా! మీ సంగతేంటి? నీ యౌవ్వన స్థితి ఎలా ఉంది? ప్రార్థనా జీవితాన్ని కల్గియున్నావా? వాక్యాన్ని చదివి అనుసరించే విధముగానే ఉన్నావా? నేటి పోటీ ప్రపంచాన్ని ఈదాలంటే, ప్రార్థనతో, వాక్యంతో కూడిన జీవితం కల్గి దేవునితో నడిచే అనుభవములోనికి రావాలి.

అలా నడిచిన ఆ ముగ్గరి సంగతి చూద్దామా? మరి! వారు ముగ్గురు కలిసి ప్రార్థించే వారు. ఎంతటి సాహసించాల్సిన అవసరం వచ్చినా తిరుగులేకుండా సాహసించే వారు. అలా వారు తినే ఆహారము విషయము లో సైతము ఎక్కడా రాజీ పడకుండా, దేవుని కొరకు ప్రత్యేకపరచుకొనిన వారుగా సవాలుగా జీవించారు. సరిగ్గా అదే సమయములో ఒక భయంకరమైన పరిస్థితిని ఎదుర్కొనవలసి వచ్చింది. అది వారి దేశ రాజు ఒక ప్రతిమను ఏర్పాటు చేసి, ఆ దేశములో నున్న వారందరు దానికి మ్రొక్కాలని, అలా మ్రొక్కకపోతే వారిని అగ్నిగుండములో వేయాలని ఆజ్ఞ జారి అయింది. అందరు ఆ ప్రకారమే చేస్తున్నారు. కాని, వారు ముగ్గురు మాత్రము పూజింపకయున్నారు. లోకములో నుంటూ నీతిగా బ్రతకాలనే వారిని లోకులంతా ఏదో విధముగా నిందించా లని కాచుకు కూర్చోవడం మామూలే, అదే విధముగా ఇరికించాలని, ఆ ముగ్గరిపై ఉన్న పగను తీర్చుకోవాలని కొందరు పగపట్టి వారు పూజించని సంగతిని రాజు గారికి చెప్పగా, వెంటనే రాజుగారు వారిని పిలిపించి అడుగగా వారు అవును మేము పూజించమని జవాబిస్తారు. అయితే వీరిని అగ్ని గుండములో వేయమని ఆజ్ఞాపించారు. దానికి వారు ఏ మాత్రము భయపడక, వెనుదిరుగక, మేము సిద్ధము. మేము నమ్ముచున్న దేవుడు మమ్మును రక్షించుటకు సమర్థుడు. రక్షింపకపోయిన సేవించుచున్న దేవుడు మండుచున్న వేడిమిగల ఈ అగ్ని గుండములో నుండి మమ్మును తప్పించి రక్షించుటకు సమర్థుడు...ఆయనే మమ్మును రక్షించును; ఒకవేళ ఆయన రక్షింపకపోయిననూ రాజా!, దేవతను మేము పూజింపమనిరి. నీవు నిలువ బెట్టించిన బంగారు ప్రతిమకు నమస్కరింప మనియు తెలిసికొనుము. అందుకు రాజు.. ఆ అగ్ని గుండము ఎప్పటికన్న ఏడంతలు వేడిమిగా చేయమని ఆజ్ఞ ఇచ్చెను. **దానియేలు 3:17-19**.

ఆ ప్రకారమే వారిని అగ్ని గుండములో వేసేశారు. ఆశ్చర్యమేమిటంటే ఎవరైతే వారిని అగ్నిగుండములో వేయుటకు వెళ్ళారో, వారంతా ఆ అగ్ని వేడిమికి తట్టుకోలేక కాలిపోయారు. అగ్ని గుండములో వేయబడినవారు అగ్ని గుండము మధ్యలో వారితోపాటు నాలుగవ వ్యక్తి కన్పిస్తున్నారు.


రాజు... అశ్చర్యపడి లేచి - ముగ్గురు మనుష్యులను బంధించి యీ అగ్నిలో వేసితిమి గదా అని తన మంత్రుల నడిగెను. వారు సత్యమేననిరి. అందుకు రాజు నేను నలుగురు మనుష్యుల బంధకములు లేకుండానే అగ్నిలో సంచరించుట నేను చూచుచున్నాను; వానికి హాని యేమియు కలుగలేదు. నాలుగవ వాని రూపము దేవదూతల రూపమును పోలినదని వారితో అన్నారు.

<u>అప్పుడు రాజు వారి దగ్గరకు</u> : మహోన్నతుడగు దేవుని సేవకులారా! బయటకు వచ్చి నాయొద్దకు రండని పిలువగా, వారు ఆ అగ్నిలో నుండి బయటకు వచ్చిరి. అప్పుడు అధికారులంతా, ఆ మనుష్యులను పరీక్షించి, వారి శరీరములకు అగ్ని యే హాని చేయకుండుటయు, వారి తలవెంట్రు కలలో ఒకటియైనను కాలిపోకుండుటయు, వారి వస్త్రములు కాలకపోవుటయు చూచిరి. అది చూచిన రాజు వీరి దేవుడు పూజార్హుడు. ఆయన తన దూతను పంపి తనను ఆశ్రయించిన దాసులను రక్షించెను.

<u>అందును బట్టి</u> : నేనొక శాసనమును నియమించుచున్నాను. ఈ విధంగా రక్షించుటకు సమర్థుడగు దేవుడు గాక మరి ఏ దేవుడును లేడు అని సాక్ష్యమిచ్చి వారిని బబులోను సంస్థానములో హెచ్చించెను.

ప్రియ యువతా!, పై మాటలు చదివిన నీ స్థితి ఏలాగుందో పరీక్షించుకోగలవా? పైన చదువబడిన ఆ ముగ్గురు యౌవ్వనులు ప్రాణాలు సైతం లెక్కచెయ్యకుండా వారి దేవుని కొరకు వారు చేసిన త్యాగమును చూసిన దేవుడు వారిని విడువలేదు, కనీసం వారి తలవెంట్రుక కూడా కాలనివ్వకుండా ఎవరైతే వారిని శిక్షించుటకు చూచితిరో, వారిని సైతం నిజమైన దేవుడు ఈయనే నని బుజువు చేయగలిగేటంతటి గొప్ప అవకాశమును వారు స్వంతం చేసుకోగలిగారు. మరి నీవు వారిలాగ సాహసించగలిగే స్థితిలోనే ఉన్నావా? లేదా సమయానుకూలంగా చతికిల పడే పరిస్థితులో ఉన్నావా?. ఇంతకాలము ఎలాగో కాలము గడిపేసిన ప్పటికీ షద్రక్, మేషాక్, అబెద్నెగో అనే ఆ యువకుల వలె సాహసించి నీ దేవుని కొరకు నిలబడాల్సిన సమయం ఆసన్నమైంది. ఇకనైన లోకాశలు, శరీరాశలు విడిచిపెట్టి **బ్రతుకుట క్రీస్తే, చావైతే మేలే** అనే నినాదంతో జీవించటానికి ఒక అడుగు నీవు ముందుకు వేయగలిగితే, ఆ ముగ్గరితో ఆయనున్నట్లు నీతో కూడా నుండి నిన్ను కూడా విజయంలోనికి నడిపించి నీ ద్వారా గొప్ప సువార్తను ప్రకటింపజేసి అనేకులను క్రీస్తుయేసే నిజమైన దేవుడని నమ్ముకునేటట్లు చేయుటకు ఆయన సమర్థుడు. “దినములు చెడ్డవి గనుక సమయమును పోనియ్యక సద్వినియోగము చేసుకొనండి.”

**నేడే నీది - రేపు నీది కాదు.**



అగ్నిగుండములో ఆ ముగ్గరితో **దేవునిదూత**

## ఉత్తర సర్కారుల బాప్టిస్ట్ సంఘం కార్యవర్గం

**అన్నవరం, న్యూస్‌లింక్ :** ఉత్తర సర్కారుల బాప్టిస్టు నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మూడురోజుల పాటు అన్నవరంలో నిర్వహించిన సంఘం సమావేశంలో రెండోరోజు కార్యవర్గ ఎన్నిక జరిగింది. అధ్యక్షుడిగా విజయకుమార్ (బొబ్బిలి, విజయనగరం జిల్లా), ఉపాధ్యక్షురాలిగా వై.సుభద్ర (కాకినాడ), కార్యదర్శిగా ఎ.బి.కె.జాన్, కోశాధికారిగా వి.హెచ్.విలియమ్స్ (విశాఖపట్నం), పెన్షన్ ఫండ్ ట్రెజరర్‌గా జి.నోవహరాజు (కాకినాడ), ట్రస్ట్ చైర్మన్‌గా టి.డి.ఎస్.కుమార్ (యలమంచిలి), అటార్నీగా వి.వెంకటేశ్వరరావు (కృష్ణాజిల్లా)లను ఎన్నుకున్నారు. సమావేశంలో కార్యవర్గ సభ్యులు పలు కీలక విషయాలపై చర్చించి నిర్ణయం తీసుకున్నారు. కార్యక్రమంలో ఆర్.నిరీషారావు, బత్తుల అప్పారావు, ఆర్.శేషగిరిరావు, రాజాల చిట్టి బాబు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బాప్టిస్ట్ సంఘం కార్యవర్గంనకు శుభాకాంక్షలు

నూతన కార్యవర్గముగా ఏకగ్రీవంగా ఎన్నుకొనబడిన కార్యవర్గమంతటికి ప్రభువు పేరట శుభాకాంక్షలు.

ఈ కార్యవర్గమంతా కలిసి ఏక మనస్సుతో ఏకాత్మతో బాప్టిస్ట్ సంఘములన్నిటికి అవసరమైన, ఆశీర్వాద కరమైన, ప్రభువు చిత్తానుసారమైన సుపరిపాలన అందిస్తారని ఆశిస్తూ, ప్రార్థిస్తూ వారికివే మా


**శుభాకాంక్షలు**





- మీ ఎడిటర్

## బైబిల్ బ్రెయిన్



### యేసుక్రీస్తు పాపరహితుడనుటకు 10 సాక్ష్యములు

1. అపొస్తలుడైన పౌలు - 2 కొరింథి॥ 5:21
2. అపొస్తలుడైన పేతురు - 1 పేతురు 2:22
3. హెబ్రీ పత్రిక గ్రంథకర్త - హెబ్రీయులకు 4:15
4. అపొస్తలుడైన యోహాను - 1 యోహాను 3:5
5. పిలాతు - యోహాను 19:4
6. పిలాతు భార్య - మత్తయి 27:19
7. యూదా ఇస్కరియోతు - మత్తయి 27:4
8. రోమా శతాధిపతి - లూకా 23:47
9. స్వయముగా క్రీస్తే - యోహాను 14:30
10. చనిపోవుటకు సిద్ధముగా ఉన్న దొంగ - లూకా 23:41

## దర్శనములున్నాయా?

1. ఒక దర్శనమందు యాకోబుకు ఐగుప్తు వెళ్ళవలసినదిగా తెలియజేయబడెను. - ఆది॥ 46:2,3
2. దావీదు ఒక దర్శనమందు దేవుని తీర్పునొంది హెచ్చరింపబడెను. - 1 దిన॥ 21:16
3. ఒక దర్శనమందు యెషయా దేవుని పరిశుద్ధతను చూచెను - యెషయా 6:1-8
4. దానియేలు ఒక దర్శనమందు గొప్ప అన్యశక్తులను చూచెను - దానియేలు 7-8
5. దానియేలు ఒక దర్శనమందు దేవుని మహిమలను చూచెను దానియేలు 10:5-9
7. యెహెజ్కేలు ఒక దర్శనమందు చెదరిపోయిన ఇశ్రాయేలీయులు తిరిగి సమకూర్చబడుట చూచెను - యెహెజ్కేలు 37
8. అననీయ ఒక దర్శనమందు సౌలుకు బోధింపవలెనని ఆజ్ఞాపింపబడెను - అపో.కా॥ 9:10
9. కొర్నేలీకి ఒక దర్శనమందు పేతురును పిలిపించవలసినదిగా తెలియజేయబడెను- అపో.కా॥ 10:3-8
10. పేతురు ఒక దర్శనమందు కొర్నేలీకి బోధింపుమని ఆజ్ఞాపింపబడెను - అపో.కా॥ 10:10-16
11. పౌలు ఒక దర్శనమందు మాసిదోనియకు వెళ్లుమని ఆజ్ఞాపించబడెను - అపో.కా॥ 16:9
12. కొరింథులో ఒక దర్శనమందు పౌలు ఓదార్చబడెను - అపో.కా॥ 18:9
13. యెరూషలేములో ఒక దర్శనమందు పౌలు ఓదార్చబడెను - అపో.కా॥ 23:11
14. ఒక దర్శనమందు పౌలు మూడవ ఆకాశమునకు కొనిపోబడి దేవుని మహిమను చూచెను - 2 కొరింథి॥ 12:1-4

# పరిశుద్ధ గ్రంథములో ప్రత్యేక లక్షణము లు కలిగిన మనుష్యులు !

| లక్షణము | మనిషి పేరు | ప్రత్యేకత | ఆధారము |
|---|---|---|---|
| 1. మొదటి మనుష్యుడు | : ఆదాము | – ప్రపంచముయొక్క మొట్టమొదటి మనుష్యుడు | – ఆది॥ 2:7 |
| 2. ఎక్కువ కాలము జీవించిన మనుష్యుడు | : మెతూషెల | – ఇతడు 969 సంవత్సరములు జీవించెను | – ఆది॥ 5:27 |
| 3. బలశాలి | : సమ్సోను | – ఫిలిష్తీయులనుండి ఇశ్రాయేలీయులకు విడుదల కలిగించుటకు దేవుడితనిని ఒక సాధనముగా వాడుకొనెను | – న్యాయా॥ 14:6; న్యాయా॥ 15:5 |
| 4. జ్ఞాని | : సొలొమోను | – ఇతడు దావీదు కుమారుడు మరియు ఇశ్రాయేలీయుల రాజు | – 1 రాజులు 3:12 |
| 5. ధనవంతుడు | : సొలొమోను | – ఇతడు దావీదు కుమారుడు మరియు ఇశ్రాయేలీయుల రాజు | – 1 రాజులు 10:23 |

## సూచక క్రియలు మరియు అద్భుత కార్యములు

### తండ్రి, కుమార, పరిశుద్ధాత్మలు చేసిన సూచకక్రియలు

| | | |
|---|---|---|
| 1. | సృష్టి | – ఆది॥ 1,2; హెబ్రీ॥ 11:3; సామెతలు 8; కీర్తన 104 |
| 2. | హనోకును తీసికొనిపోవుట | – ఆది॥ 5:19–24; హెబ్రీ॥ 11:5; యూదా 1:14,15 |
| 3. | జలప్రళయము | – ఆది॥ 6–8; మత్తయి 24:37–39; హెబ్రీ॥ 11:7; |
| 4. | బాబెలు యొద్ద భూజనులందరి భాషను తారుమారు చేయుట | – ఆది॥ 11; యెషయా 13:1 |
| 5. | ఫరోను, అతని ఇంటివారిని మహా వేదనలచేత బాధించుట | – ఆది॥ 12:10–20 |
| 6. | మోషే మృతి | – ద్వితీ॥ 32 |
| 7. | అబీమెలెకుకు స్వప్నమందు కనబడుట | – ఆది॥ 20:1–7; 17,18 |
| 8. | హాగరు చూచిన నీళ్ల ఊట | – ఆది॥ 21:14–21 |
| 9. | బేత్షెమెషువారిపై తీర్పు | – 1 సమూ॥ 6:19 |
| 10. | మోషే కుష్ఠ చెయ్యి | – నిర్గమ॥ 4:6–12 |
| 11. | దాగోను పతనము | – 1 సమూ॥ 5:1–5 |
| 12. | రాజుచున్న పొయ్యి మరియు అగ్నిజ్వాల | – ఆది॥ 17:15–19; 18:10–14; 21:1–8 |
| 13. | శారా గర్భధారణ | – ఆది॥ 17:15–19; 18:10–14; 21:1–8 |
| 14. | లోతు భార్యను ఉప్పు స్తంభముగా మార్చుట | – ఆది॥ 19:24–28; లూకా 17:28,32 |
| 15. | ఇశ్రాయేలీయుల నిర్గమము | – ద్వితీ॥ 8:4; 29:5; నెహెమ్యా 9:21 |
| 16. | మోషే చేతి కఱ్ఱ | – నిర్గమ॥ 4:1–5; 7:8–13; 2 తిమోతి 3:8 |
| 17. | బిలాము గాడిద మాట్లాడుట | – సంఖ్యా॥ 22:20–35; 2 పేతురు 2:15; యూదా 1:11 |
| 18. | ఫిలిష్తీయుల గడ్డల రోగము | – 1 సమూ॥ 5:6–12; 6:17,18; ద్వితీ॥ 28:27; కీర్తనలు 78:66 |
| 19. | సొదొమ గొమొఱ్ఱాలను నాశనము గావించుట | – ఆది॥ 19; మత్తయి 10:15; 2 పేతురు 2:6; యూదా 1:7 |
| 20. | మండుచున్న పొద | – నిర్గమ॥ 3:1–14; ద్వితీ॥ 33:16; మార్కు 12:26; లూకా 20:37; అపో.కా॥ 7:30,31 |

........ మరిన్ని వచ్చే సంచికలో ..............

నా(దేవుని) మాట జాగ్రత్తగా ఆలకించి మంచి పదార్థములు భుజించుడి - యెషయా 55:2

**అల్ఫా ఓమెగా**

**కేటరింగ్ & కుకింగ్**

అతి తక్కువ ధరకు కేటరింగ్ చేయబడును

ప్రొ॥ ఎఫ్రాయిమ్ సెల్: 9704569906

డో.నెం: 23-8 27, సింహగిరి కాలని,గాజువాక -26

## సువార్త అందని ప్రాంతాలు చెప్పండి!

మీకు తెలిసిన లేదా మీరున్న ప్రాంతములో ఇంత వరకు సువార్త ప్రకటించబడకపోయినా లేదా సువార్త ప్రకటించాల్సిన అవసరమున్నా మాకు తెలియజేయండి చాలు. మేము టీమ్‌తో వచ్చి సువార్త ప్రకటిస్తాము.

**గమనిక :-** పత్రికలపై మీ అడ్రస్ ముద్రిస్తాము, స్థలము చెప్పండి చాలు.

**వివరములకు :-** 9440930833, 8499813383.

## తక్కువ ధరలో సువార్త పత్రికలు

మీ సంఘ అడ్రసుతో ప్రింట్ చేసి ఇస్తాము. (మినిమం 5వేలు కాపీలు చేయించుకోవాలి). వంద పత్రికల నుంచి లభ్యం. మీ చర్చి లేదా పరిచర్య, స్టాంప్ వేసుకునే వెసులుబాటుతో...

**గమనిక** :- మీరు నిజముగా నశించిపోతున్న ఆత్మలపట్ల భారం కలిగి, సువార్త పత్రికలు కొనుక్కునే పరిస్థితి లేకపోతే మీకు పత్రికలు పూర్తిగా ఉచితము.

(మోసపోకుడి దేవుడు వెక్కిరింపబడడు).

వివరములకు సంప్రదించండి :–
హెవెన్ వే బైబిల్ హౌస్ లేదా జె.సి.హోమ్

మీకు చదువు విషయంలో ఏ అర్హత లేకపోయిన 7 సం॥ల సేవా అనుభవం కలిగిఉంటే మాయొద్ద B.Th sp ని 12 సం॥ల సేవా అనుభవం కలిగినచో B.D. spని మీఇంటి వద్దనుండే చదువుకొని సర్టిఫికేట్ సంపాదించుకొనండి

ఉద్యోగస్తులకు సుభవార్త కరెస్పాండెన్స్ కోర్స్ ద్వారా మీరు మీ ఇంటి వద్దనుండే వాక్యములోనున్న నిరూపించబడి నిర్ధారణచేయబడిన సత్యములను నేర్చుకొనుటతోపాటుగా బైబిల్ డిగ్రీలను కూడ సంపాదించుకొనవచ్చును

అంతర్జాతీయ విలువలతోకూడిన యూనివర్సిటీ వారి ఆమోదపు సర్టిఫికేట్‌ను పొందుకొనగలరు

| Our Specialization Courses | ప్రతీ కోర్స్‌లోను మా పరిశోధనలు | క్లాసస్ జరుగు పద్ధతులు |
|---|---|---|
| 1. Bachelor of Theology | 1. బైబిల్ లో సమస్యాత్మక విషయాలపై | 1. కరెస్పాండెన్స్ కోర్స్ లు |
| 2. Bachelor of Divinity | 2. డినామినేషన్స్ సిద్ధాంతాలపై | 2. కాలేజ్‌లో రెగ్యులర్ తరగతులు |
| 3. Mastor of Divinity | 3. తప్పడు సిద్ధాంతాల ప్రమాదాలపై | 3. వారమునకు ఒక్క రోజు తరగతులు |
| 4. Mastor of Theology | 4. నూతనముగా కనిపెట్టే మర్మాలపై | |
| 5. Biblical Ph.D | | |

అన్ని కోర్స్‌లకు అడ్మిషన్స్ జరుగుచున్నవి

వాక్యములోనున్న సత్యాల పరిశోధనలో రాజీపడని, రాజీలేని బోధలకొరకు

ఆశక్తి గలవారు మా ఫోన్ నెంబర్లద్వారా మమ్ములను వెంటనే సంప్రదించండి



Dr.K.Raju
DIRECTOR

BIBLE DOCTRINES RESEARCH COLLEGE
Regd No: 106/2011
Affiliated by UNITED THEOLOGICAL RESEARCH UNIVERSITY, – Hyderabad,
UTRU has approved an accredited by International Christian Education Association - USA
Contact us:7794944197, 9505526710, New Karasa Main Road, Visakhapatnam, A.P. INDIA

ఆర్. సి. యఫ్. ద్వారా బెస్ట్ విషస్
మీ కుటుంబికులకు
స్నేహితులకు, శ్రేయోభిలాషులకు
పుట్టిన రోజు, పెండ్లిరోజు
వార్షికోత్సవం, పదవీ విరమణ
విదేశీయానం
ఇంకా ఇతర శుభాకాంక్షలు
తెలియజేయుటకు
సంప్రదించండి :
సెల్: 9396235152

ఈ స్థలమందు చేయబడు ప్రార్థనపై ఆయన (యేసు) కనుదృష్టి నిలిచియుండును.
బేతేల్ ప్రేయర్ మందిర్ (చర్చ్)
BETHEL PRAYER MANDIR (CHURCH)
ఆరాధన వేళలు
శుక్రవారం : ఉ॥ 10 గం॥లకు - స్త్రీల ఉపవాస ప్రార్థన
ప్రతీ ఆదివారం :
ఉ॥ 7 గం॥లకు - సండేస్కూల్
ఉ॥ 8 గం॥లకు - ఆరాధన
సా॥ 4 గం॥లకు - యవ్వనస్థుల కూడిక
మీప్రార్థనా అవసరతల కొరకు దైవజనులను సంప్రదించండి
9396235152

సంఘకాపరి
పాస్టర్. జీవన్
ప్రతి నెలా మొదటి ఆదివారం ప్రభురాత్రి భోజన కార్యక్రమము.
ప్రతి నెలా ఆఖరి రోజు రాత్రి 9 గం॥లకు ఆల్‌నైట్ ప్రేయర్

## దేవదూతలు తొంగిచూశాయి


బాప్తీస్మము తీసుకున్న వారితో సేవకులు, కుటుంబికులు
బాప్తీస్మము ఇస్తున్న సేవకులు

**విశాఖ, న్యూస్‌లింక్ :-**

**బేతేల్ లో బాప్తీస్మములు** దేవుని అద్భుత కృపను బట్టి ఈ 2015 నూతన సంవత్సరంలో బేతేల్ ప్రేయర్ మందిర్(చర్చి) నుంచి 13 మంది (శివ, లక్షణ్, జోయ్, దేవా, ప్రేమ్‌కుమార్, రమణి, గ్లోరి, భాస్కర్, అనురాధ, అమ్మాయమ్మ, రామారావు, ఉదయ్, కనక) తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ నామములో బాప్తీస్మములు ఇవ్వడమైనది. తద్వారా పరిశుద్ధుల సహవాసంలోనికి చేర్చబడియున్నారు. ఈ కార్యక్రమములో దైవజనులు జోషఫ్ కె.రంగారావు గారు, పాస్టర్.రాజా బాబు గారు, పాస్టర్.రాజు గారు మరియు సంఘకాపరి పాస్టర్ జీవన్, అలాగే సంఘం సభ్యులు సమక్షములో ఘనముగా జరిగింది. ఈ శుభ సమయమును బట్టి పరలోకమందు ప్రభువు, దేవదూతలు తొంగి చూసి ఆనందించడమైనది. బాప్తీస్మములు పొందిన వారు, మరియు సంఘస్తులంతా ఎంతో ఆనందముతో ప్రభువుని స్తుతించి, ఘనపరిచారు. సమస్త మహిమ, ఘనత, ప్రభావములు దేవునికే చెల్లును గాక!.

ఆమెన్.

ఆల్‌నైట్ ప్రేయర్ లో అద్భుతాలు
ప్రతి నెలా ఆఖరి రోజు దైవాభిషేకముతో నింపబడిన స్వస్థత, ప్రవచన, వివేచన వరములు కలిగిన దైవజనులు దైవ వర్తమానముతో పాటు దేవుని అద్భుత కార్యాలను జరిగిస్తారు.
రండి కలిసి దేవుని మహిమను, అనుభవించి, దైవస్వస్థతలు పొందుదాం.
జనవరి 31 (శని)
రా॥ 9 గం॥ల నుండి 1 గం॥ వరకు

స్త్రీల ఐక్య ఉపవాస ప్రార్థన
ఫిబ్రవరి 14 (శని)
ఉ॥ 10 గం॥ల నుండి 3 గం॥ వరకు
సాక్ష్యము మరియు దైవ వర్తమానం
సిస్టర్ జ్ఞానలత గారు
గాజువాక
రండి కలిసి దేవుని మహిమను, అనుభవించి, దైవస్వస్థతలు పొందుదాం.

స్థలం :- బేతేల్ ప్రేయర్ మందిర్ (చర్చ్)
మల్కాపురం పోలీస్ స్టేషన్ వెనుక, A.K.C కాలని,
చర్చి రోడ్, మల్కాపురం, విశాఖపట్నం - 11.
సెల్ : 9396235152.

సువార్త కూడికలకు సులువైన
7 గం॥బ్యాకప్ వచ్చే
మెగా సౌండ్ సిస్టమ్
సేవకులకు అందుబాటులో సువార్త సాధనం. ఒక సారి చార్జింగ్ పెడితే సునాయాసంగా 7గం॥లు వినియోగించుకోగలిగే విధంగా రూపొందించబడినదే ఈ మెగా సౌండ్ సిస్టమ్.
ఒక్కసారి కొంటే జీవితాంతం వాడుకోవచ్చు

ఒక బాక్సు పట్టుకెళ్తే చాలు.
దీని ప్రత్యేకతలు
- ఒక కార్డ్ లెస్ మైక్ సెట్ ఉచితం
- మెమొరి కార్డ్ & పెన్ డ్రైవ్ ప్లేయర్
- లాప్ టాప్ ఇన్‌పుట్
- 2 వైర్ మైక్స్
- ఒకే సారి మూడు మైకులు వాడుకోవచ్చు
- యల్.ఈ.డి. ల్యాంప్ వాడుకోవచ్చు
సెల్ : 9542786220, 7842492447

RAJ
SOUNDS
MIC & LIGHTING
మా వద్ద
✦ మ్యూజిక్ టీమ్
✦ గాస్పల్ సింగర్స్
✦ సౌండ్ సిస్టమ్
సౌకర్యం కలదు

బ్రదర్. డేవిడ్ రాజు
Kanithi Road,
Nr. Ratna vari
vantillu,
Gajuwaka, VSP-26
9948855577
9618855577

సువార్త ప్రకటించాలని ఆశ ఉందా? అయితే...రండి!
సువార్త ప్రకటించాలని ఆశ ఉంది కాని నేను ఎలా ప్రకటించాలి? నేను ఎవరితో వెళ్ళాలి? నన్ను ఎవరు ప్రోత్సహించు వారు లేరే? అని కుమిలిపోతున్న మీకు
శుభవార్త - రండి!...
మీ కోసము భారముతో కూడిన సువార్త టీమ్ సిద్ధముగా ఉన్నది.
వివరములకు: 9966353664

## సంఘములో నేడు ఉండవలసిన ఉన్నత సత్యాలు

# యాజకత్వము

సంఘములలో యాజకత్వము ప్రధానమైన విషయం. దీని విషయమై అనేకులు అనేక భావాలు కలిగియుండుట మనం చూడగలము. నేడు నిజంగా యాజకత్వము పట్ల మనకు సరియైన అవగాహన కలుగకపోవటం మనకు చాలా నష్టం జరిగిస్తోంది. అందుకే ఈ సంచికలో చిన్న ప్రయత్నం మాకు కలిగిన అవగాహన మేరకు కొంతైనా వివరాలు అందిస్తే మంచిదని ఈ వ్యాసం వ్రాయుచున్నాను. యాజకత్వం మధ్యవర్తిత్వాన్ని సూచిస్తుంది. దేవునికి మానవులకు మధ్య పాపం అగాధాన్ని సృష్టించగా, యాజకుడు తన యాజక ధర్మము చేత మానవునికి దేవునికి మధ్య వారధిగా నిలిచాడు. దీనిని మనం వాక్యం ద్వారా పరిశీలిద్దాం.


### మొదటిగా యాజకుడెవరు ?

యాజకుడు దేవుని చేత పరిశుద్ధపరచబడినవాడు.. - నిర్గమ॥ 29:44
యాజకుడు దేవునికి ప్రతిష్ఠితమైనవాడు.. - లేవీ॥ 21:6; 21:7
యాజకుడు దేవుని సన్నిధిని సంచరించువాడు, నివసించువాడు.. - నిర్గమ॥ 27

### రెండవదిగా యాజకుని ధర్మాలు మరియు విధులు ఏమిటి ?

1. పరిశుద్ధ స్థలమును కాపాడువాడు.. - సంఖ్యా॥ 3:38
2. మందిరములో దీపము వెలిగించువాడు.. - నిర్గమ॥ 27:20-21
3. బలిపీఠము మీద నిత్యము మంట మండుచుండ చేయువాడు.. - లేవీ॥ 6:12-13
4. పరిమళ ద్రవ్యము ధూపములు వేయువాడు.. - నిర్గమ॥ 30:7-8
5. బలులు అర్పించువాడు.. - లేవీ॥ 1:1-17
6. దేవుడు ప్రజలను దీవించుటకు వారు మధ్యవర్తులు.. - సంఖ్యా॥ 6:23-26
7. దేవుడిచ్చిన విధులను ప్రజలకు బోధించుట.. - లేవీ॥ 10:11
8. ప్రజలకు ఉన్న కుష్టును పరీక్షించి నిర్ధారించుట.. - లేవీ॥ 13:2
9. ప్రజల సమీకరణకు, కదలికలపై బూరలు ఊదుట.. - సంఖ్యా॥ 10:8
10. ప్రజలను అపవిత్రతలో నుంచి పవిత్రపరచుట.. - లేవీ॥ 15:15
11. నిబంధన మందసమును మోయుట.. - యెహోషువ 3:6

దేవుని యొక్క ప్రణాళికలో పైనున్న విధులు కేవలం యాజకులు మాత్రమే చేయాలి. ఏ ఇతర వ్యక్తులు చేయుటకు దేవుడు అనుమతి నియ్యలేదు. మరియు ప్రజలు వీటిని చేయుటకు అర్హులు కారు.




పై పటాన్ని చూసి మనం కొంత అవగాహన చేసికొనవచ్చును.

**హెబ్రీ॥ 5:1** ప్రతి ప్రధాన యాజకుడును మనష్యులలో నుండి ఏర్పరచబడినవాడై, పాపముల కొరకు అర్పణలను బలులను అర్పించుటకు దేవుని విషయమైన కార్యములు జరిగించుటకై మనుష్యుల నిమిత్తము నియమింపబడెను. ఈ యాజకుడు మనుష్యుల నిమిత్తము నియమింపబడినవాడు. కాని అతడు బలహీనుడని వాక్యము స్పష్టంగా తెలియజేయుచున్నది.

**హెబ్రీ॥ 5:2** తాను కూడ బలహీనత చేత ఆవరింపబడియున్నందున అతడు ఏమియు తెలియనివారియెడలను త్రోవతప్పినవారి యెడలను తాలిమి చూపగలవాడై యున్నాడు. అనగా ఈ యాజకుడు తాను కూడ బలహీనత కలిగియుండుట చేత ప్రజల పట్ల తాను కనికరము చూపగలవాడుగా ఉన్నాడు. ఇది ఒక విధంగా దేవుడు యాజకుని ఏర్పరచి తన కనికరాన్ని ఘనంగాను పరోక్షంగాను చాటుకొన్నాడు. కాని ఈ యాజకుని బలహీనత మామూలు ప్రజలకు విమోచన ఇచ్చేదిగా కనిపించదు.

**హెబ్రీ॥ 5:3** ఈ హేతువు చేత ప్రజల కొరకు ప్రాయశ్చిత్తం చేయు యాజకుడు తన కోసము కూడ తనకు తానె ప్రాయశ్చిత్తం చేసుకొనవలసినవాడుగా మనకు కన్పిస్తాడు.

### ఈ యాజకుని బలహీనతలు :

1. ఇతడు తనకు తాను కూడా బలహీనుడుగా జీవించు మామూలు మానవుడే.
2. ఇతడు దేవుని సన్నిధిని చేరుటకు తప్పనిసరిగా తనకోసం తాను ప్రాయశ్చిత్తం చేయాలి.
3. ఇతడు మామూలు క్రమం మాదిరిగా అనగా ఆచారం మాదిరిగా కార్యక్రమాలు చేయువాడుగా మారాడు, కాని ఈ యాజకుడు ప్రజలకు విడుదల ఇవ్వలేని వాడు.
4. ఇతడు నిత్యము నిలుచుండువాడుగా కన్పించలేదు కాని కొంతకాలము మట్టుకే పరిమితం అయినవాడుగా కన్పిస్తాడు.. ఇతని అనంతరము మరియొకని వెదుకవలసివస్తోంది.
5. ఇతడు ప్రతి సంవత్సరం చేసిన కార్యక్రమాన్నే చేస్తూ ప్రజలకు ఒకేసారి ప్రాయశ్చిత్తం చేయలేని వాడుగా మారాడు.
6. ఇతడు మాత్రమే తెరలోపలికి వెళ్లువాడుగా ఉన్నాడు కాని ప్రజలు నిత్యము బయట నిలుచువారుగా ఉన్నారు.
7. ఇతని క్రియలు వలన పాపము నిలిచియుండినది మరియు బలులు నిలిచియుండినవి. ఈ విధమైన బలహీనతలచేత ఈ యాజకుడు.
   అ) మానవుల కొరకు నిలిచియుండి, పడిపోవు వానిగాను,
   ఆ) కార్యక్రమాలు చేయుచుండియు ఫలితం ఇవ్వలేని వానిగాను,
   ఇ) శాశ్వత పరిష్కార మార్గం కనుగొనలేనివానిగాను, ఇవ్వలేనివానిగాను,
   ఈ) పాపం బలాన్ని తుడిచివేస్తూ కూడా, నిలిపియుంచువానిగాను,
   ఉ) నిజమైన దైవమానవ సంబంధాలు నెలకొల్పలేనివానిగాను,

మనకు కనిపిస్తూ విలువలు సంఘంలో లేకపోవటానికి కారకుడుగా పరోక్షంగా కనిపిస్తాడు. దీని ద్వారా యాజకుని నిస్సహాయత మరియు మానవునికి ఏమి చేయలేని దశను మనం చూడగలము.

- మిగిలినది వచ్చే సంచికలో...

"రియల్ క్రిస్టియన్ ఫ్యామిలీ"
మంత్లీ న్యూస్ పేపర్ సబ్‌స్క్రిప్షన్
"రియల్ క్రిస్టియన్ ఫ్యామిలీ" అనే ఈ మంత్లీ న్యూస్ పేపర్
మీకు నచ్చితే! నచ్చినవి - అందరికి చెప్పండి, నచ్చకపోతే నచ్చనివి - మాకే చెప్పండి.
ఈ పత్రిక ప్రతి నెల పోస్టు ద్వారా పొందవచ్చు. ఈ పత్రిక పొందుకొనుటకు
ఎస్.ఎమ్.ఎస్ : 9396235152, ఫోన్ : 9542786220,
ఈ మెయిల్ : rcf2011mnm@gmail.com, ఫేస్‌బుక్ : nava jeevan kumar,
అతి త్వరలో వెబ్‌సైట్ ద్వారా కూడా పొందవచ్చు
ఈ పత్రికను పొందగోనువారు సంవత్సరానికి కేవలం రూ.200/- మాత్రము చెల్లిస్తే చాలు.
అది కూడా పేపర్ ఖర్చు పోగా మిగిలినది జె.సి.హోమ్‌లో అనాధ పిల్లల పోషణార్థమై ఖర్చు చేయబడుతుంది.
Online A/c : 30612852471, S.Nageswara Rao, S.B.I., B.H.P.V. Branch, VSP.
HEAD OFFICE : # 8-11-23, Beside Latha Hospital, Old Gajuwaka, Visakhapatnam-26, AP.
BRANCH OFFICE : P.O.Box No : 1130, Malkapuram, VSP-11.

వధువు కావలెను
అబ్బాయి వివరములు
వయస్సు : 25 సం॥లు
చదువు : M.A., B.Th., M.Div.
రంగు : ఛామన ఛాయ
వృత్తి : చర్చి పాస్టర్
వధువు నుంచి కోరేవి
వయస్సు : 22 లేదా 23 సం॥లు
చదువు : Degree ఆపై
రంగు : తెలుపు
ఏకైక కుమారుడు, సొంత చర్చి, ఇల్లు, కారు మరియు 3కోట్లకు పైగా ఆస్తి కలదు.
వివరములకు సంప్రదించండి : గాజువాక, 9848337835



పరిచర్యా శక్తి గలవారికి
అవకాశం
మీరు క్రీస్తును ఎరిగినవాడైయుండి దేవుని పరిచర్యలో వాడబడాలనే ఆశక్తి కల్గి, దేవుని కొరకు ఏదో ఒకటి చేయాలనే ఆశ కల్గిన వారైతే
ఇప్పుడే కాల్ చేయండి -
మీ ఆశకు తగిన పరిచర్యతో
మీకు అవకాశం కల్పిస్తాము.
Cell : 9396235152, 9542786220

బేతేల్ ప్రేయర్ మందిర్ వారి నిర్వహణలో
మల్కాపురం పోలిస్ స్టేషన్ వెనుక, చర్చ్ రోడ్, రాజీవ్ కాలని, మల్కాపురం, విశాఖపట్టణం.
నరకము నుంచి తప్పించుకొనే
న్యూ ఇయర్ నీకోసం
తేది : 26 జనవరి 2015 సోమవారం
సమయం : సా॥ 5:30 గం॥లకు
స్థలం కమ్యూనిటీ హాల్ ఎదురుగా
ఎ.కె.సి.కాలని, మల్కాపురం పోలీస్ స్టేషన్ వెనుక



పాస్టర్. జీవన్
బేతేల్ ప్రేయర్ మందిర్, సంఘకాపరి



ప్రసంగికులు
పాస్టర్. M. రాజు
యూత్ రివైవల్ ఫైర్ మినిస్ట్రీస్, విశాఖపట్నం
ప్రేమతో ఆహ్వానించువారు : యంగ్ రివైవల్స్ - 9966353664, 9542786220
సహ నిర్వాహకులు : యూత్ రివైవల్ ఫైర్ మినిస్ట్రీస్, యంగ్ ఆలివ్స్ (అండర్) ట్రూ లైట్ చర్చి

పరీక్షలు మీ కోసం మీ కోసం మేము
రానున్న మార్చిలో 1 నుంచి 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ మరియు ఇంజినీరింగ్ చదువులలో సంవత్సరమంతా చదివి ఫైనల్ పరీక్షలు వ్రాయుటకు సిద్ధపడుచున్న మీ కొరకు ఒక గొప్ప ప్రణాళిక
పరీక్షలు అంటే కొంత మందికి భయము, ఆందోళన, జ్వరం, విరేచనాలు వంటివి కలుగడం సహజం - అయితే అవి ఇవి కలుగకుండా, మీరు ధైర్యముగా పరీక్షలు వ్రాసి, ఆ పరీక్షలలో గొప్ప విజయము పొందుటకు మేము సహాయపడగలము. గమనిక : స్లిప్‌లు అందించుట కాదు.
మా సహాయం కొరకు సంప్రదించండి : 9542786220, 9966353664

యేసు - నీ కోరికను సిద్ధింపజేసి - నీ ఆలోచన యావత్తును - సఫలపరచును గాక !

*Printed, Published, Edited and Owned by Sandiparthi Nageswara Rao, D.No. 8-11-25, Beside Latha Hospital , Heaven way Road, Old Gajuwaka, Visakhapatnam - 530 026, Andhra Pradesh. Ph : 9396235152. Printing : SRI NEW TEC PRINT NEEDS.*